KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :109 | బుధవారం 19 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

# గుట్టు రట్టయితదనే కుట్ర


రైతు సమస్యలు చర్చకొస్తే తమ బండారం బయటపడుతుందనే భయంతో కాంగ్రెస్ సర్కార్ కుట్ర చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అందులో భాగంగానే అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలను రద్దు చేసిందని ధ్వజమెత్తారు. రైతుల పక్షాన తాము సంధించే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక శాసనసభ సాక్షిగా రేవంత్‌రెడ్డి సర్కార్ పారిపోయిందని ఎద్దేవాచేశారు. మంగళవారం అసెంబ్లీ లాబీల్లో హరీశ్‌రావు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఆక్షేపించారు. ప్రతిపక్షం గొంతునొక్కి ప్రజాసమస్యలను పరిష్కరించకుండా ఉండటమే ప్రభుత్వ విధానంగా మారిపోయిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఖరి సరి కాదని స్పీకర్, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి, అసెంబ్లీ కార్యదర్శికి తమ అభ్యంతరాన్ని, అభిప్రాయాన్ని చెప్పామని తెలిపారు. ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సభ్యులడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రశ్నోత్తరాలనే రద్దు చేయటం ఏమిటని ప్రశ్నించారు. సమావేశాల్లో జీరో అవర్ పెట్టినా పెట్టకపోయినా తప్పసరిగా ప్రశ్నోత్తరాలు పెట్టాల్సిందేనని స్పష్టంచేశారు.


2 లో

# బీసీల లెక్కలు తీసి లాకర్ల దాసుకోలె ..

**బిల్లు పాస్ చేసినం.. ఇది మా చిత్తశుద్ధి: సీఎం రేవంత్**

● దుర్బుద్ధి ఉన్నోళ్లు ఈ సర్వేలో పాల్గొనలేదు ● ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కులగణన ● 50% మించొద్దని సుప్రీంకోర్టు చెప్పలేదు.. లెక్కలడిగింది ● మేం 8 పేజీలు సెల్ఫ్ డిక్లరేషన్ ఫార్మ్ రెడీ చేసినం ● 22 న ఢిల్లీ బీసీ సంఘాలు మీటింగ్ కి రాహుల్ వచ్చేలా ప్రయత్నం చేస్తా ● రాహుల్ గాంధీ కి అభినందన సభ పెట్టండి ● బీసీ సంఘాల నేతలతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి


2 లో


2 లో

## ప్రశ్నోత్తరాల ఎత్తివేతపై బీఆర్ఎస్ అసంతృప్తి

- అసెంబ్లీ జరుగుతున్నా ప్రొటోకాల్ పాటించరా?
- జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ ఎత్తేయండి
- స్పీకర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ



# హైడ్రా పేరుతో వసూళ్ల దందా..

## మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగ : కేటీఆర్

రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్.

ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

2 లో

# మూసీ పునరుజ్జీవం చేసి తీరుతం: మంత్రి శ్రీధర్‌బాబు

మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఎవరికైనా అపోహలుంటే నివృత్తి చేస్తామని చెప్పారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమంపై శాసనమండలిలో సభ్యులు మహేశ్ కుమార్ గౌడ్, టి.జీవన్ రెడ్డి, బల్మూరి వెంకట్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. 'మూసీ ఒడ్డున ఉంటున్న పేదలు, మధ్య తరగతి ప్రజల కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వాళ్లు ఇతరులను నమ్మి మోసపోయారని గుర్తించి వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తున్నం. తెలిసి తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు. తెలియకుండా ఇబ్బంది పడుతున్న వారికి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తా'మన్నారు.


2 లో

# రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కార్ భరతం పడుతాం.. కేటీఆర్ హెచ్చరిక

కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.

ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు.

2 లో

# బీసీ రిజర్వేషన్ల బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు


బీసీ రిజర్వేషన్ల బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎమ్మెల్సీ కవిత ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగిందని ఆమె మండిపడ్డారు.

కాలేల్కర్ కమిటీ నివేదికను పక్కన పడేసిందే కాంగ్రెస్ పార్టీ, మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని కవిత గుర్తు చేశారు.


2 లో

## నేటిమాట

పనికి పరిమితులు, కొలమానాలు లేవు. చెయ్యాలన్న చిత్తశుద్ధి, పట్టుదల ఉంటే చాలు.



- రామోజీరావు

# ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతాం..


సుదీర్ఘమైన వర్గీకరణ పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రోజు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం సందర్భంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. ఎన్నో ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న చారిత్రాత్మకమైన సందర్భం ఇదన్నారు. దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 1960 లోనే ఉమ్మడి రాష్ట్రంలో దామోదరం సంజీవయ్య లాంటి దళితుడుని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. దళితుడు మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ నియమించిందన్నారు. పంజాబ్ కేసు సుప్రీం కోర్టులో సుదీర్ఘంగా కొనసాగిందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఏడుగురు జడ్జిల ముందు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా న్యాయవాదితో సుప్రీం కోర్టులో మన వాదనలు వినిపించామన్నారు.


2 లో

# ఈడీకి చేరిన బెట్టింగ్ యాప్స్ వ్యవహారం!

యూట్యూబర్లు, పలువురు ప్రముఖుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిసున్న బెట్టింగ్ యాప్స్ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. రంగంలోకి దిగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్.. వాళ్ల సంపాదన, ఆదాయాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.

బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన యూట్యూబర్ల వ్యవహారంపై ఆరా తీసిన ఈడీ.. వాళ్లకు జరిగిన చెల్లింపుల వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే నమోదైన కేసుల ఆధారంగా 11 మంది వివరాలను ఈడీ తెప్పించుకున్నట్లు సమాచారం. మనీలాండరింగ్, హవాలా రూపంలో నగదు చెల్లింపులు జరిగి ఉండొచ్చని ఈడీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది.



మరోవైపు బెట్టింగ్ యాప్స్ కేసులో పంజాగుట్ట పోలీసులు ఇప్పటికే 11 మందిపై కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన మరింత మందిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇవాళ సాయంత్రం విచారణకు హాజరుకావాలని కొందరికి నోటీసులు కూడా జారీ చేశారు. అయితే విచారణకు వాళ్లు కొంత గడువు కోరగా.. అందుకు పోలీసులు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో మరికొందరికి నోటీసులు కూడా ఇచ్చే అవకాశం ఉంది.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



## హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగ : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి.. వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు.

సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## ప్రశ్నోత్తరాల ఎత్తివేతపై బీఆర్ఎస్ అసంతృప్తి

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు భేటీ అయ్యారు. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలోని స్పీకర్ చాంబర్‌లో ఆయనను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, గంగుల కమలాకర్, కేపీ వివేకానంద, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కోవ లక్ష్మి, పాడి కౌశిక్‌రెడ్డి, విజయుడు తదితరులు కలిశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేయటం అన్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరారు. ఒకవైపు శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పటికీ మరోవైపు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులే అధికారిక కార్యక్రమాలను నిర్వహించడంపై నిరసన వ్యక్తంచేశారు. సమావేశాలు సాగుతున్న సమయంలోనూ ప్రొటోకాల్ ఉల్లంఘన జరుగుతున్నదని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్పీకర్ దృష్టికి తెచ్చారు. ఈ ఉల్లంఘనలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.


## బీసీల లెక్కలు తీసి లాకర్ల దాసుకోలె .. బిల్లు పాస్ చేసినం.. ఇది మా చిత్తశుద్ధి: సీఎం రేవంత్

కులగణన చేపట్టి బీసీల లెక్కలు తీసి గత ప్రభుత్వం మాదిరిగా తాము లాకర్లో దాచుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ అసెంబ్లీ కమిటీ హాలులో బీసీ సంఘాల నాయకులు ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తాము చాలా పకడ్బందీగా కులగణన సర్వే చేపట్టామని అన్నారు. కొంత మంది దుర్బుద్ధి ఉన్నోళ్లు సర్వేలో పాల్గొనలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా కులగణన నిర్వహించి.. రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ చెప్పారని, దానిని అమలు చేస్తామని అన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్ల పెంపు కుదరదని సుప్రీంకోర్టు చెప్పలేదని సీఎం అన్నారు. కులగణనలో తీసిన లెక్కలను అడిగిందని అన్నారు. ఇందుకోసం తాము 8 పేజీల సెల్ఫ్ డిక్లరేషన్ సిద్ధం చేశామని చెప్పారు.

బీసీ వర్గాలు ఓట్లు వేయడం వల్లే తాము అధికారంలోకి వచ్చామని వివరించారు. కుల గణన చేసి పూర్తి చేసిన ఫిబ్రవరి 4 ను సోషల్ జస్టిస్ డే గా ప్రకటించామని సీఎం తెలిపారు. బీసీ కులగణనపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సీనియర్ మంత్రైన ఉత్తమ్ రెడ్డి చైర్మన్ గా, మంత్రి పొన్నమ్ మెంబర్ గా నియమించామని చెప్పారు. అధికారులతో పనిచేయించే నేత కావాలనే ఉత్తమ్ కుమార్ రెడ్డిని చైర్మన్ గా నియమించినట్టు చెప్పారు. డెడికేషన్ కమిషన్ వద్దని అధికారులు చెబితే తాను ఒప్పుకోలేదని, బీసీ సామాజిక వర్గానికి చెందిన బూసాని వెంకటేశ్వరరావును చైర్మన్ గా నియమించినట్టు చెప్పారు.

ఈ నెల 22న ఢిల్లీలో జరిగే బీసీ సంఘాల మీటింగ్ కు రాహుల్ గాంధీ వచ్చేలా ప్రయత్నం చేస్తానని సీఎం చెప్పారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లేందుకు ఒక రైలు ఏర్పాటు చేద్దామని, ఆ బాధ్యతను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చూస్తారని అన్నారు. రిజర్వేషన్లు పెంపు, జనగణన లో కుల గణన చేయాలని ప్రధాన డిమాండ్ పెట్టాలని అన్నారు. మనం ఒత్తిడి చేయకుంటే బీజేపీ సర్కారు కులగణన చేపట్టబోదని అన్నారు. బీసీ కులగణను కార్యాచరణలో పెట్టేలా చేసిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి అభినందన సభ ఏర్పాటు చేయాలని కోరారు. అది సూర్యాపేటనా.? పరేడ్ గ్రౌండా అనేది డిసైడ్ చేయాలని బీసీ సంఘాల నేతలకు చెప్పారు.

## ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



గత ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం కాదని, వాటిపై విచారణ జరిపిస్తే ఆ నివేదికతో సభలో చర్చించాలే తప్ప.. ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నిరాధార ఆరోపణలతో ప్రతిపక్షంపై బురదజల్లేందుకు ప్రభుత్వం సభా సమయాన్ని దుర్వినియోగం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ చర్చించాలని ప్రభుత్వం అనుకొంటే 2014 నుంచి ఇప్పటివరకు చర్చించాలని మరోసారి స్పష్టం చేశారు.

సోమవారం శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు ముగిసిన తర్వాత గురువారం వాయిదా వేసిన '2019%-%24 మధ్య జరిగిన కుంభ కోణాలపై' లఘు చర్చలో ప్రభుత్వ సమాధానానికి చైర్మన్ మోషేన్ రాజు అనుమతించారు. దీనిపై ప్రతిపక్ష నేత అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వం ఒక పక్కన విచారణకు ఆదేశించామంటూనే, సభలో ఎలా మాట్లాడుతుందని ప్రశ్నించారు. ఇదే లఘు చర్చపై మంత్రి సమాధానానికి గత వారం అవకాశం ఇచ్చారని, 2014 నుంచి చర్చిద్దామని తాము అప్పుడే చెప్పామని అన్నారు. ప్రతిపక్షంపై బురద జల్లేందుకే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు.

పైగా విచారణ అని చెప్పి దాన్ని ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మరో 6 నుంచి 10 నెలల్లో విచారణ నివేదికలు తీసుకొచ్చి సభలో చర్చించాలని చెప్పారు. 2014%-%19 మధ్య జరిగిన కుంభకోణాల మీద కేసుల దర్యాప్తు పూర్తయిందని, నివేదికలూ వచ్చాయని, వాటి మీదా చర్చ జరగాలని స్పష్టంచేశురు. అయినప్పటికీ మంత్రి సమాధానం ఇవ్వాలనుకొంటే.. ఇలాంటి ఏకపక్ష చర్చలో మేము పాల్గొనలేమని స్పష్టం చేుశారు. సభ నుంచి వెళ్లిపోతున్నాం అంటూ వాకౌట్ చేశారు.

తెలుగుదేశం పార్టీ పాలనలో పలు కుంభకోణాలు జరిగాయని, వాటిపై కేసులు నమోదయ్యాయని, దర్యాప్తు కూడా పూర్తయిందని తెలిపారు. వాటిపై మాత్రం చర్చకు ప్రభుత్వం అంగీకరించడం లేదని బొత్స మీడియా పాయింట్ వద్ద విమర్శించారు. ఇది కూటమి ప్రభుత్వ ద్వంద్వ వైఖరి కాదా అని నిలదీశారు.

చీఫ్ విప్‌పై చైర్మన్ ఆగ్రహం

ప్రతిపక్ష నేత మాట్లాడుతున్న సమయంలో చీఫ్ విప్ అనురాధ సమాధానం చెబుతానంటూ లేచి నిల్చోగా చైర్మన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి ఉండగా మీరు క్లారిఫికేషన్ ఎలా ఇస్తారని, మీకు సంబంధం లేదు కూర్చోవాలని చెప్పారు. ఇలాంటి సంప్రదాయాలు తీసుకొచ్చి మంత్రులు సభను తప్పుదోవ పట్టించొద్దని హితవుపలికారు.

మార్షల్స్‌తో సభ్యులను సభలోకి తీసుకురండి!

ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేసి వెళ్లిపోవడంపై మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో కుంభకోణాలపై చర్చకు బీఏసీలో ప్రతిపక్షం ఆమోదించిందని, కానీ సభలో 2014%-%19 ప్రభుత్వ పాలనపై ఆరోపణలు చేసి వాకౌట్ చేసిందని అన్నారు. చర్చకు సిద్ధంగా ఉంటే రమ్మనండని అన్నారు. గతంలో మార్షల్స్‌ను పెట్టుకుని సభను అవమానించారని, ఇప్పుడు మార్షల్స్‌కు చెప్పి బయట ఉన్న సభ్యులను లోపలికి తీసుకురావాలని అన్నారు.

## రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కార్ భరతం పడుతాం.. కేటీఆర్ హెచ్చరిక

కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.

ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు.

ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

## మూసీ పునరుజ్జీవం చేసి తీరుతం: మంత్రి శ్రీధర్‌బాబు

మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఎవరికైనా అపోహలుంటే నివృత్తి చేస్తామని చెప్పారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమంపై శాసనమండలిలో సభ్యులు మహేశ్ కుమార్ గౌడ్, టి.జీవన్ రెడ్డి, బల్మూరి వెంకట్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. 'మూసీ ఒడ్డున ఉంటున్న పేదలు, మధ్య తరగతి ప్రజల కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వాళ్లు ఇతరులను నమ్మి మోసపోయారని గుర్తించి వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తున్నం. తెలిసి తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు. తెలియకుండా ఇబ్బంది పడుతున్న వారికి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తా'మన్నారు.

గంగానది, సబర్మతి నది పునరుజ్జీవం కార్యక్రమానికి ఇచ్చినట్లు మూసీ నదికి కూడా నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే అనేక సార్లు సీఎం కూడా కోరారని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం గుజరాత్, యూపీలపై చూపిస్తున్న ప్రేమ తెలంగాణ రాష్ట్రంపై చూపించడం లేదని విమర్శించారు. ప్రజలకు కాలుష్యం లేని నీళ్లు, గాలి అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ విషయంలో విపక్షాలు మంచి సలహాలు ఇస్తే స్వీకరిస్తామన్న మంత్రి, రాజకీయాలు చేయొద్దని సూచించారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు

బీసీ రిజర్వేషన్ల బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎమ్మెల్సీ కవిత ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగిందని ఆమె మండిపడ్డారు.

కాలేల్కర్ కమిటీ నివేదికను పక్కన పడేసిందే కాంగ్రెస్ పార్టీ, మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని కవిత గుర్తు చేశారు. బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరాగాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదు. వి.పి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ వాదించారు. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం చేయించింది కానీ ఆ నివేదికను ఇప్పటివరకు బయట పెట్టలేదు. ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదు? అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు.

బీసీ వర్గీకరణ కోసం మోదీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు..? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలి. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారు ఎందుకు చెప్పడం లేదు..? అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసి తమ పోరాటాలతో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషనన్ను నియమించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు..? నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలి అని కవిత డిమాండ్ చేశారు.

కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు..? బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుంది. బిల్లులో కేటగిరీ వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఎందుకు పెట్టలేదు..? ఏ గ్రూపుకు ఎంత రిజర్వేషన్లు కేటాయిస్తారన్న వివరాలు లేవు. న్యాయపరమైన చిక్కుల్లో ఈ చట్టాలు ఇరుక్కోవద్దన్నది తమ అభిప్రాయం.

చిన్న చిన్న విషయాల మీద ఎవరైనా కోర్టుకు వెళ్తే చట్టాలను కొట్టివేసే ప్రమాదం ఉంది. బీసీ సబ్ ప్లాన్ ను ప్రభుత్వ రూపొందించాలి. బీసీలకు ఏటా రూ 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి గత ఏడాది కేవలం 9200 కోట్లను మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు.

ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధిలో దేశం అమెరికాను దాటిపోయేది.

మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరాల పాటు దూరం పెట్టడం బాధాకరం. బిసి, ఎస్సీ, ఎస్టి, మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుంది. ఎంతోమంది పోరాట వీరులు, త్యాగధనులు ఉన్నటువంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23 శాతం ఎప్పుడు భర్తీ కాలేదు. యూపీఎస్సీలో 27 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలు కూడా ఎదుర్కొంటున్నారు. దేశంలో 50 శాతం జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15 శాతం మాత్రమే సంపద ఉంది%ొ% ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉంది అని కవిత అన్నారు.

భిన్న వృత్తుల సమూహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారు. అయినప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరం. బీసీలకు, మహిళలకు రాజ్యాంగ రక్షణ లేకపోవడం వల్ల విస్మరణకు గురవుతున్నారు. ఆర్థిక స్వతంత్రం, అధికారం, ఆత్మగౌరవం కోసం బీసీలంతా పోరాటం చేస్తున్నారు. అనేక బీసీ కులాలు దుర్భరమైన పరిస్థితులు అనుభవిస్తుండడం ఆందోళనకరం. సంచార జాతుల వారి పిల్లలకు విద్య విషయంలో ఎంతో ఆవేదన కలుగుతుంది. కేసీఆర్ సంచార జాతుల వారి కోసం రెసిడెన్షియల్ స్కూల్ లలో ప్రత్యేకంగా కోటాను ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని అమలు చేయకపోవడం దారుణం అని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు.

## గుట్టు రట్టయితదనే కుట్ర

రైతు సమస్యలు చర్చకొస్తే తమ బండారం బయటపడుతుందనే భయంతో కాంగ్రెస్ సర్కార్ కుట్ర చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అందులో భాగంగానే అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలను రద్దు చేసిందని ధ్వజమెత్తారు. రైతుల పక్షాన తాము సంధించే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక శాసనసభ సాక్షిగా రేవంత్‌రెడ్డి సర్కార్ పారిపోయిందని ఎద్దేవాచేశారు. మంగళవారం అసెంబ్లీ లాబీల్లో హరీశ్‌రావు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఆక్షేపించారు. ప్రతిపక్షం గొంతునొక్కి ప్రజాసమస్యలను పరిష్కరించకుండా ఉండటమే ప్రభుత్వ విధానంగా మారిపోయిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఖరి సరి కాదని స్పీకర్, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి, అసెంబ్లీ కార్యదర్శికి తమ అభ్యంతరాన్ని, అభిప్రాయాన్ని చెప్పామని తెలిపారు. ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సభ్యులడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రశ్నోత్తరాలనే రద్దు చేయటం ఏమిటని ప్రశ్నించారు. సమావేశాల్లో జీరో అవర్ పెట్టినా పెట్టకపోయినా తప్పసరిగా ప్రశ్నోత్తరాలు పెట్టాల్సిందేనని స్పష్టంచేశారు.

రూ.50 వేల కోట్ల భూమి తాకట్టు బాగోతం

ప్రభుత్వం రూ.50 వేల కోట్ల భూమి తాకట్టు బాగోతం వెలుగులోకి వస్తుందనే ప్రభుత్వం ప్రశ్నోత్తరాలను రద్దు చేసిందని హరీశ్ దుయ్యబట్టారు. హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి రూ.20 వేల కోట్లు, టీజీఐఐసీకి చెందిన భూముల నుంచి రూ.10 వేల కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ భూముల నుంచి రూ.10 వేల కోట్లు, జీహెచ్ఎంసీ ఆస్తులు తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు ఇలా మొత్తం రూ.50 వేల కోట్ల విలువైన భూమి, ఆస్తులను తాకట్టు పెట్టి అప్పు తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైందని చెప్పారు. దీనిపై ప్రశ్నోత్తరాల్లో కేటీఆర్ ప్రశ్న జాబితాలో ఉన్నదని, సమాధానం చెప్పాల్సి వస్తుందన్న భయంతోనే ప్రభుత్వం దాటవేసిందని మండిపడ్డారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను వెబ్‌సైట్లల్లో పెట్టడం లేదని తెలిపారు.

ఎకరానికి 25 వేల పరిహారం ఇవ్వాలి

రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోవటానికి ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని హరీశ్ మండిపడ్డారు. 'ఈ యాసంగిలో పంటలు ఎండిపోతున్నాయి. ప్రాజెక్టుల్లో నీళ్లున్నా ఎందుకు విడుదల చేయటం లేదు' అనే కేటీఆర్ ప్రశ్న ఉన్నదని, దీనిపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం చెప్పకుండా పారిపోయిందని ఎద్దేవాచేశారు. పంటలు ఎండిపోడానికి తమదే బాధ్యత అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంగీకరించిన విషయాన్ని గుర్తుచేస్తూ పంటలెండిన రైతులకు ఎకరానికి రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దేవాదుల కింద లక్షా 50 వేల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు ప్రభుత్వం 33 రోజులపాటు పంప్‌లు ఆన్ చేయకపోవటమే కారణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేవాదులతోపాటు మల్లన్నసాగర్ ప్రాజెక్టులో నీళ్లున్నా విడుదల చేయకపోవడం వల్ల దుబ్బాక నియోజకవర్గంలో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు.

రుణమాఫీలేదు..రైతుబంధు వేయలే

రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారని హరీశ్ తెలిపారు. వానాకాలం, యాసంగి పంటకాలాల్లో రైతుభరోసాపై ప్రభుత్వం దాటవేస్తున్నదని చెప్పారు.రుణమాఫీ పూర్తయిందని సీఎం, మంత్రులు పదేపదే చెప్తున్నారని, వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా కనీసం 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదని తెలిపారు. సిద్దిపేటలో మొత్తం 43,363 మంది రైతులుంటే వారిలో 22,949 మంది రైతులకే రుణమాఫీ అయ్యిందని, 20,514 మంది రైతులకు మాఫీ కాలేదని వివరించారు. రైతుభరోసా రూ. 39 కోట్లు మాత్రమే రైతులకు చేరిందని, ఇంకా రూ. 37 కోట్లు వేయలేదని వివరించారు. ఆంధ్రప్రదేశ్ జలదోపిడీ కారణంగా మహబూబ్‌నగర్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో పంటలు ఎండిపోతున్నాయని హరీశ్ ఆవేదన వ్యక్తం చేశారు.

జీతాల కోసం రోడ్డెక్కాల్నా?

ఉద్యోగులకు జీతం కావాల్నంటే రోడ్కెక్కాల్సిందేనా? అని హరీశ్ ప్రశ్నించారు. నిమ్స్ సెక్యూరిటీ సిబ్బంది వేతనాలపై మంగళవారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. నిమ్స్ సెక్యూరిటీ సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుండా, వారిని కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డెక్కే దుస్థితికి నెట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంతో అంకితభావంతో దవాఖానలో రాత్రింబవళ్లు సేవలందిస్తున్న సిబ్బంది ప్రతి నెలా జీతాల కోసం చేతులు జోడించి అడగాల్సి వస్తున్నదని, రోడ్డెక్కి పోరాటం చేస్తే తప్పా ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని చెప్పారు. ఉద్యోగుల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు తియ్యటి మాటలు, ఇప్పుడేమో తీవ్ర నిర్లక్ష్యం కాంగ్రెస్ మోసపూరిత పాలనకు నిదర్శనమని విమర్శించారు. కష్టజీవుల న్యాయమైన హక్కులను కాలరాస్తూ, వారి కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి న్యాయమా? అని ప్రశ్నించారు. నిమ్స్ సెక్యూరిటీ సిబ్బందికి జీతాలు వెంటనే విడుదల చేయాలని, మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతినెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోళ్లలో విఫలం

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్ ధ్వజమెత్తారు. కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చెయ్యకపోవడం వల్ల రైతులు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. తమ హయాంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేసిందని వివరించారు. 'మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్నవడ్లు కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. వాస్తవానికి ఇప్పటివరకు 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది' అని వివరించారు.

రైతు సమస్యలు పరిష్కరించకుండా సర్కార్ పరార్

రైతు సమస్యలపై సంధించే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక ప్రభుత్వం పారిపోయిందని హరీశ్‌రావు ఆరోపించారు. నీళ్లులేక పంటలు ఎండుతున్నాయన్నారు. ఆందోళన చెందుతున్న రైతులు అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం ధైర్యాన్ని ఇస్తుందని ఆశిస్తే వారికి నిరాశే ఎదురైందని ఆయన ఆవేదన చెందారు. ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం వల్లనే పంటలు ఎండుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటి సమస్యతోపాటు రైతుభరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు వంటి ముఖ్యమైన రైతు సమస్యలపై తాము ప్రశ్నోత్తరాల్లో ప్రభుత్వం దృష్టికి తెద్దామని సిద్ధమయ్యామని వివరించారు. తనతోపాటు ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, గంగుల కమలాకర్ బీఆర్ఎస్ నుంచి సభ దృష్టికి తెచ్చి తద్వారా సమాధానం వస్తుందని ఆశిస్తే వాటికి సమాధానం ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతో ప్రభుత్వం పారిపోయిందన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతాం..

సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగానే శాసనసభలో తీర్మానం చేశామన్నారు. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. న్యాయ నిపుణులను సంప్రదించి వన్ మెన్ కమిషన్ ను ఏర్పాటు చేశామన్నారు. వన్ మెన్ కమిషన్ ఇచ్చిన నివేదికను తూచా తప్పకుండా ఆమోదించామని వివరించారు. 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి 15 శాతం రిజర్వేషన్లు వారికి పంచామన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుందన్నారు. వారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల్లో ప్రాధాన్యం కల్పిస్తామని ప్రకటించారు.

జనగణన పూర్తి కాగానే రిజర్వేషన్ల పెంపు..

వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అందరూ సమర్థిస్తున్నారన్నారు. 2026 జనగణన పూర్తి కాగానే ఆ లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతామన్నారు. రిజర్వేషన్లు పెంచడం వాటిని సహేతుకంగా పంచడం తమ బాధ్యత అని అన్నారు. సభా నాయకుడిగా నేను మాట ఇస్తున్నానని.. ఇందిరమ్మ రాజ్యంలో మీకు అన్యాయం జరగదని భరోసానిచ్చారు. రిజర్వేషన్లను పెంచి వాటిని అమలు చేసే బాధ్యత తామే తీసుకుంటామన్నారు. బిల్లు ఆమోదానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులు

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం ఇదేనా ప్రజా పాలన?




మోత్కూర్ 18మార్చ్ ( క్రాంతి న్యూస్ )మోత్కూర్ మండలంలో నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తు చర్యలకు దిగారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారన్న సమాచారంతో మోత్కూర్ టౌన్ టిఆర్ఎస్వి అధ్యక్షులు జంగ శివ, బిఆర్ఎస్వి మోత్కూర్ మండల అధ్యక్షులు పబ్బు ప్రవీణ్, బీఆర్ఎస్వి నాయకులు, బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిట్ట సాయి కుమార్‌లను మంగళవారం ఉదయం మోత్కూర్ పోలీస్ స్టేషన్‌లో ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ అరెస్టులను బీఆర్ఎస్వి నాయకులు తీవ్రంగా ఖండించారు. అక్రమ నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, అన్నారు. ఇదేనా ప్రజా పాలన? అంటూ ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై నిరసన తెలిపే నాయకులపై అక్రమ కేసులు బనాయించడం దారుణం అని వ్యాఖ్యానించారు. ఇక ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని అణిచివేయడానికి ఇటువంటి అరెస్టులు జరుగుతున్నాయని, వారు ఆరోపించారు. పోలీసులు మాత్రం శాంతి భద్రతల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకున్నామంటూ వివరణ ఇచ్చారు.

# ప్రభుత్వం వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

### -మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి



మోత్కూర్ 18మార్చ్ ( క్రాంతి న్యూస్)ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూరు విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది వరి పంటకు అనుకూల పరిస్థితులు లేకపోవడంతో రైతులు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. కొందరి పొలాల్లో పంట పూర్తిగా ఎండిపోయినప్పటికీ, మరికొందరి పొలాల్లో సగానికి పైగా నష్టపోయిందని తెలిపారు. కాళేశ్వరం నీటిని కనీసం రెండు నెలల పాటు అందించినట్లయితే, ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదని రైతులు ఆవేదన చెందుతున్నరన్నారు. పంట దిగుబడి తగ్గడంతో రైతులు అమ్మకానికి సిద్ధమైన వరిని మధ్యవర్తులు చౌక ధరలకు కొనుగోలు చేసి, క్వింటాలుకు 3 కిలోల వరకూ తగ్గించి, హమాలి, కమిషన్ పేరుతో రైతులను నిండా దోచుకుంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే స్పందించి వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అలాగే పూర్తిగా ఎండిపోయిన పొలాలను గుర్తించి, ఎకరానికి 25,000 నష్టపరిహారం అందించాలని, వెంటనే రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు న్యాయం చేయకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించాల్సిన అవసరం ఏర్పడుతుంది అని హెచ్చరించారు.

# గ్రామ పంచాయితీ కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### -సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు





మోత్కూర్ 18మార్చ్ ( క్రాంతి న్యూస్ ) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామ పంచాయితీలో సపాయి కార్మికుడిగా పనిచేస్తున్న కొంపల్లి సోమయ్య విధి నిర్వహణలో తీవ్రంగా గాయపడటంతో, ఆయనకు నాణ్యమైన వైద్యం అందించి, కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు.ఆదివారం రోజు విలేకరులతో మాట్లాడుతూ తన పనిలో నిమగ్నమైన సోమయ్య, ప్రమాదవశాత్తు ట్రాక్టర్ నుంచి జారి పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. ప్రస్తుతం ఆయన తీవ్రంగా బాధపడుతున్నారని, SC సామాజిక వర్గానికి చెందిన ఈ నిరుపేద కార్మికుడి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, అలాగే కుటుంబానికి ఆర్థిక సాయం అందించాల్సిందిగా డిమాండ్ చేశారు. పేద కార్మికులు తమ విధుల్లో ప్రమాదాలకు గురి అయినప్పుడు వారిని నిర్లక్ష్యం చేయకుండా, వైద్య సేవలు, మెరుగైన సదుపాయాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ స్థాయిలో శ్రమించే కార్మికులు అలాంటి ప్రమాదాల బారిన పడితే వారిని ఆదుకునే విధంగా ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోవాలో పునర్విమర్శించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# మోత్కూర్ లో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం

మోత్కూరు 18మార్చ్ (క్రాంతి న్యూస్ )యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలోని సుందరయ్య కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన యూసుఫ్ నీటి ప్లాంట్ను మజీద్ ఏ నూర్ కమిటీ సభ్యులు ప్రారంభించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడానికి ఈ ప్లాంట్ ఉపయోగపడుతుందని, స్థానికులు దీన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులైన ఎండి మునురుద్దీన్, ఎండి జానీ పాషా, అమీర్, జాంగిర్ పాషా, ఖయ్యూం, అలిముద్దీన్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారిని అఖిలపక్షంతో కలిసిన గుమ్మడి నరసయ్య

## సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ కు ఇవ్వాలి ఇల్లందు రెవెన్యూ డివిజన్ తో పాటు కొమరారం బోడు మండలాలను ఏర్పాటు చేయాలని



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో సీఎం గారి చాంబర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలసిన ఇల్లందు అఖిలపక్షంతో గుమ్మడి నరసయ్య అనంతరం ముఖ్యమంత్రి గారికి వివరిస్తూ చరిత్ర కలిగిన ఇల్లందును, రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని,కొమరారం, బోడు, నూతన మండలాలుగా ఏర్పాటు చేయాలన్నారు. సీతారామ ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో గోదావరి జలాలను ఇల్లందు నియోజకవర్గంతో పాటు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాలకు రాకుండా చేస్తున్నారన్నారు. ఇప్పుడు కాకపోతే ఎప్పుడూ కూడా ఈ నియోజకవర్గాలకి నీళ్లు వచ్చే అవకాశము లేదన్నారు. ఈ నియోజకవర్గాలకు గోదావరి జలాలను అందించాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోయారు. ముఖ్యమంత్రి గారు స్పందిస్తూ, ఇరిగేషన్ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని, అఖిలపక్షం ఏర్పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలను, అధికారులను పిలిపించి మాట్లాడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారు పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క గారు ఇల్లందు ఎమ్మెల్యే మహబూబాబాద్ డోర్నకల్ వైరా ఎమ్మెల్యేలతో పాటు ఈ కార్యక్రమంలో ఇల్లందు అఖిలపక్ష నాయకులు, దేవరకొండ శంకర్, ఆలేటి కిరణ్, గౌని నాగేశ్వరరావు ముద్రగడ వంశీ, గోపగాని శంకర్రావు, షేక్ యాకుబ్ షావలి బండారుమోహన్ రావు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు టెంట్లు మెడికల్ కిట్లు ఇవ్వాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



ఆత్మకూర్,18 మార్చి(క్రాంతి న్యూస్): ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో టెంట్లు మెడికల్ కిట్లు ఇవ్వాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజు ఆత్మకూరు మండలం గుంటిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూయల సమస్యలు తెలుసుకొని వారితో మాట్లాడుతూ గుంటిపల్లి గ్రామంలో ఉపాధి కూలీలకు రోజు కూలి 100.120 మాత్రమే వస్తుందని కూలీల పోరాట ఫలితంగా నిర్ణయించినటువంటి కనీస కూలి 300 రూపాయలు రావడంలేదని పని ప్రదేశాలలో టెంట్లో మెడికల్ కిట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీని 150 రోజులకు పెంచుతామని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పినటువంటి హామీ అమలు కావడం లేదని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీకి ప్రతి సంవత్సరం తక్కువ డబ్బులు కేటాయిస్తు ఈ సంవత్సరం కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని దేశం మొత్తం ఉపాధి హామీకి రెండు లక్షల అరవై వేల కోట్లు అవసరమని అన్నారు బిజెపి విధానాలతో ఉపాధి హామీనీ నానాటికి బలహీనపరచాలని ప్రయత్నిస్తుందని ఈ విధానాలు కూలీలు అంత తిప్పి కొట్టాలని కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 800 ఇవ్వాలని సంవత్సరానికి ?200 రోజుల పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలికే అవకాశం చారిత్రాత్మకం



మక్తల్ మార్చ్ 18 (క్రాంతి న్యూస్) అదృష్టం కలిగించిన నియోజకవర్గ వాసులకు రుణపడి ఉంటా బీసీ వర్గాలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపిన మఖ్తల్ కాంగ్రెస్ నేతలు రాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న బీసీ రిజర్వేషన్ బిల్లు కు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదముద్ర పలకడం, అదే సమయంలో తాను శాసనసభలో ఎమ్మెల్యేగా ఉండి బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలిపే అవకాశం కలగడం అదృష్టమని, ఇలాంటి అవకాశాన్ని తనకు కలిగించిన మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అన్ని పార్టీలతో మంతనాలు జరిపి రిజర్వేషన్ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా చొరవ చూపిన మంత్రులు, ఇతర నాయకులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. విద్యా, ఉద్యోగరంగం తో పాటు రాజకీయంగా, ఇతర అన్ని అంశాల్లో బీసీ రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించి ఫలాలను అందించేలా కృషి చేయాలని అన్ని పార్టీల నేతలను కోరారు. ఇటు మక్తల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి, బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోద ముద్ర వేయడం చారిత్రాత్మకమని కొనియాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... రిజర్వేషన్ బీసీలకు ఎంత అవసరమో వాటి ప్రాముఖ్యతను వివరించారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ కోసం ఎమ్మెల్యే గళ మెత్తి అందరికీ ఆదర్శంగా నిలిచారని, అవసరమైతే రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రంతో ఎంతటి పోరాటానికైనా తాను సిద్ధమని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చెయ్యడానికైనా సిద్ధమని ప్రకటించడం ఆయన చిత్తశుద్ధికి నిరసనమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణన సర్వేను విజయవంతంగా నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించారని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో బీసీ వర్గాలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని, రిజర్వేషన్ అమల్లోకి వస్తే అన్ని రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకొని మరింతగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఈసీ ప్రతిపాదనతో మా వాదనకు మద్దతు



క్రాంతి న్యూస్: ఓటరు జాబితాల్లో అనుమానాస్పద పేర్లపై కాంగ్రెస్ లేవనెత్తిన అభ్యంతరాలకు ఎన్నికల సంఘం (ఈసీ) ప్రతిపాదన బలం చేకూరుస్తోందని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ తెలిపారు. ఆధార్‌ను ఓటర్ ఐడీలతో అనుసంధానం చేస్తామని ఈసీ మంగళవారం ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు ఓటరు జాబితాల సంస్కరణకు ఈసీ నిపుణులు, 'ఉడాయ్' (భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ)కు నడుమ సాంకేతికపరమైన సంప్రదింపులకు ఎన్నికల సంఘం ప్రతిపాదించిందన్నారు. ఓటరు జాబితాల్లో అసాధారణ చేర్పులు, అనూహ్యమైన తొలగింపుల అంశాన్ని కాంగ్రెస్‌తోపాటు ఇండియా కూటమి పదే పదే లేవనెత్తినట్లు రాహుల్ 'ఎక్స్' ద్వారా చెప్పారు. 2024 మహారాష్ట్ర విధానసభ, లోక్‌సభ ఎన్నికల ఓటరు జాబితాలను ఫొటోలతో బహిరంగపరచాలన్న తన డిమాండును పునరుద్ఘాటిస్తున్నట్లు తెలిపారు. భారతీయుల్లో ఏ ఒక్కరూ ఓటుహక్కు కోల్పోకుండా, వారి గోప్యతకు భంగం వాటిల్లకుండా ఈసీ హామీ ఇవ్వాలని రాహుల్ డిమాండ్ చేశారు.

క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఆదేశాల మేరకు మహిళలకు ఒకరోజు శిక్షణ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చుకోమల



క్రాంతిన్యూస్ : పరకాల లో తెలంగాణ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ గార్ల ఆదేశాల మేరకు తెలంగాణ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళలకు ఒక్కరోజు నాయకత్వ శిక్షణ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల గారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో, ప్రభుత్వ పథకాలలో మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఈరోజు సభ్యత్వం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తెలంగాణలో ఏదైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన,గెలిచిన అలాగే 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు గల మహిళలు రాజకీయ పట్ల ఆసక్తి ఉన్నవారిని తెలంగాణ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఒక్కరోజు మిమ్మల్ని సత్కరిస్తుంది మరియు నాయకత్వ శిక్షణ ఇస్తుంది కాబట్టి మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం తీసుకోగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొచ్చు అనంతరావు, రెండవ వార్డ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బొచ్చు జెమిని, ఇందిరమ్మ కమిటీ మెంబర్ బొచ్చు అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరుక చరణ్, బొచ్చు మౌనిక, బొచ్చు కవిత, బొచ్చు భద్ర, బొచ్చు శారద, బొచ్చు దశకోటి, రాహుల్, రాంబాబు, వెన్నెల, గుర్రం రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నాం.

- ఈ చట్టం బీసీల పోరాట మొదటి విజయం
- బీసీ రిజర్వేషన్లను పెంచుతూ చట్టం చేసిన సీఎంకు
- బిల్లుకు మద్దతు పలికిన రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు
- బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి
- జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



మొగుళ్లపల్లి18 మార్చి (క్రాంతిన్యూస్ ): బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు, ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయమని ఆయన ప్రకటించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మదాయ మంత్రి కొండా సురేఖలకు, ఇదే సమయంలో ఈ బిల్లుకు బేషరతుగా మద్దతు తెలిపిన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. బీసీ బిల్లు ఆమోదం తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటం పైన అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు.

# విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం..

- బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా..
- బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని డిమాండ్..



(క్రాంతిన్యూస్ ): విద్యుత్ఘాతంతో ఇల్లు దగ్ధమైన ఘటన హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది.విషయం తెలిసిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గారు బాధితులు రేణుకుంట్ల కుమారస్వామి(ధర్మ),సమ్మయ్య కుటుంబాలను పరామర్శించారు.సంఘటన జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు,నిత్యావసర వస్తువులు, వంటసామాగ్రి, 5 క్వింటాళ్ల బియ్యం,రూ.1 లక్ష నగదు కాలి బూడిద అయినట్లు బాదితులు మాజీ ఎమ్మెల్యే గారి తెలుపుతూ వాపోయారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ...బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.పరకాల తహసీల్దార్ కు ఫోన్లో మాజీ ఎమ్మెల్యే మాట్లాడాతూ ఘటన స్థలాన్ని సందర్శించి ఇరుకుటుంబాలకు తక్షణమే బియ్యం,నిత్యావసర సరుకులు అందేలా చూడాలని కోరారు.భాదితులకు ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందివ్వాలని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి బండి సారంగపాణి అశోక్ మాజీ సర్పంచ్ రాజయ్య సమ్మిరెడ్డి సనత్ కుమార్ మరియు గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ వైతాళికుడికి ఘన కీర్తి

**బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం**

**తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి గారి పేరును పెట్టడం ఎంతో గర్వకారణం**

**ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి 18మార్చ్, (క్రాంతిన్యూస్ ): తెలంగాణ రాజకీయం అన్నా, సాంఘిక చైతన్యం అన్నా వెంటనే గుర్తుకొచ్చే పేరు, వనపర్తి నియోజకవర్గ మొదటి ఎమ్మెల్యే సురవరం ప్రతాపరెడ్డి పేరే పత్రికా సంపాదకుడు, పరిశోధకుడు, పండితులు, రచయిత, ప్రేరకుడు, క్రియాశీల ఉద్యమకారుడి బహుముఖ ప్రజాశాలి ప్రతాపరెడ్డి పేరును యూనివర్సిటికి పెట్టడం హర్షణీయం. యూనివర్సిటికీ ఆయన పేరు పెట్టడం వలన వనపర్తి కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరినట్లయ్యింది. సోమవారం అసెంబ్లీలో యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టే బిల్లు పాస్? అవడం జిల్లాకే గర్వకారణం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికిహృదయపూర్వక కృతజ్ఞతలులు తెలిపారు.





# పరకాల బస్టాండ్ కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు..

**పరకాల బస్ స్టేషన్ లో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చలివేంద్రం (కూల్ వాటర్) కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు.**




(క్రాంతిన్యూస్ ): ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరకాల బస్టాండ్ లోకి చుట్టుపక్కల మండలాల ప్రజలు నిత్యం విద్య వ్యాపార అవసరాల నిమిత్తం కోసం రవాణా చేస్తుంటారు. అందులో భాగంగా వేసవికాలం దృష్ట్యా ప్రజల దహర్తి తీర్చడానికి మా వంతు సహాయంగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. పరకాల పట్టణానికి చెందిన వైశ్య మిత్రులు అరుణ ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ %డ% సీడ్స్ యజమాని- గందె వెంకటేశ్వర్లు , సంజయ్ మెడికల్స్ యజమాని నాగబండి సంజయ్ ,గంగా వాటర్ ప్లాంట్ యజమాని ఇమ్మడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రజా సేవలో భాగంగా చలివేంద్రం ను ఏర్పాటు చెయ్యడం జరిగినది . ఇట్టి కార్యక్రమం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా చలివేంద్రమును ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎండాకాలం మార్చి మాసం మండుటెండల్లో ప్రజల దాహార్తిని తీర్చే సదుద్దేశంతో తమ వంతు సహాయం అందించే దిశగా పరకాల బస్టాండ్ ఆవరణలో ప్రయాణీకులకు ప్రజలందరికీ చల్లని నీళ్లను అందించాలనే ఉద్దేశంతో మార్చి మాసం నుండి మే ఎండాకాలం పూర్తయ్యే వరకు చలివేంద్రమును నిర్వహిస్తామని తెలియ జేయడం జరిగినది.మానవసేవయే మాధవ సేవగా భావించి ఈ చలివేంద్రమును ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఎంతో సంతోషంగా ఉందని ప్రజల సహాయ సహకారాలతో దేవుని అనుగ్రహంతో రాబోయే కాలంలో మరింత ప్రజాసేవ చేయడానికి కృత నిశ్చయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల బస్ డిపో ఎస్ టీ ఐ.కృష్ణకుమారి, బస్టాండ్ ఇన్చార్జి సురేందర్, డిపో కంట్రోలర్ రమేష్,సి ఆర్ సి. తిరుపతి, విలేజి బస్సు ఆఫీసర్ సదానందం బస్ డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికులు పలువురు పాల్గొన్నారు.



# కేరళ రాష్ట్రం వలె పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పని కల్పించాలి

- పట్టణా విలీన గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించాలి
- బి. ప్రసాద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డిమాండ్




క్రాంతిన్యూస్ :కేరళ రాష్ట్రం వలె తెలంగాణ రాష్ట్రంలో కూడా పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీని నిర్వహించలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బి ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిన్న ఈరోజు రెండు రోజులపాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశము కామ్రేడ్ సుంకరి సంపత్ అధ్యక్షతన ముకుందలాల్ మిశ్రా భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో కార్పొరేషన్ పరిధిలో చుట్టుపక్కల ఉన్న గ్రామాలను విలీనం చేయడం జరిగింది. ఈ గ్రామాలలో జాబ్ కార్డు ఉన్న ఉపాధిహామీ కార్మికులకు టెక్నికల్ గా పట్టణ ప్రాంతంలో ఉన్నారు కాబట్టి ఉపాధి హామీ చట్టం వర్తించదని అధికారులు పని కల్పించడం లేదు దీనితో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ గారి జోక్యం చేసుకొని విలీన గ్రామాల లో ఉన్న కార్మికులకు ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. సాంకేతికంగా పట్టణాలుగా మారిన ఆ గ్రామాలలో ఇంకా కూలీల జీవితాలలో మార్పు ఏమి రాలేదని అందుకే అధికార యంత్రాంగం వీరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సిపిఎం పార్టీ అధికారంలో ఉన్న కేరళలో ఉపాధి హామీ పట్టణ ప్రాంతాల్లో కూడా అమలు చేసి కార్మికులకు ఉపాధి కల్పిస్తుందని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టంలో ఉన్న విధంగా పనిముట్లు పని ప్రాంతాలలో నీడ సౌకర్యం త్రాగునీరు సౌకర్యం పతమ చికిత్స కిట్టు తదితరులు అందుబాటులో ఉంచడం లేదని వెంటనే జిల్లా పిడి గారు పని ప్రదేశాలలో ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు. సౌకర్యాలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ కల్పించే అంతవరకు సమరశీల పోరాటాలు చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా కార్యదర్శి గుడికందుల సత్యం జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు రాయకంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం

**-పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొమురోజు శ్రీనివాస్**



మొగులపల్లి 18 మార్చి (క్రాంతిన్యూస్ ): గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ముఖ్యమంత్రి..ప్రధాన మంత్రి చేయని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేయడమనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశ పెట్టీ చట్ట బద్దత చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయమని పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొమురోజు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసేందుకు దేశంలోనే మొదటి సారిగా కులగణన చేసి..బీసీల లెక్కలను తేల్చి..విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడం కోసం అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింప చేయడం గర్వకారణమన్నారు. ఈ బిల్లు ద్వారా బీసీలకు విద్యా, ఉద్యోగం మరియు రాజకీయ రంగాల్లో న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర మంత్రివర్గం మరియు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలందరికీ బీసీ సామాజిక వర్గం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కొమురోజు శ్రీనివాస్ అన్నారు.

# పరకాల పట్టణ కేంద్రంలోఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 9వ రోజు రిలే నిరాహార దీక్షకు పరకాల జర్నలిస్టుల సంఘం మద్దతు తెలంగాణ మాదిగ జర్నలిస్టులపురం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్



(క్రాంతిన్యూస్ ): షెడ్యూల్ కులాల వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగా గారిలిపిలుపుమేరకు ఈరోజు పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీ ఆధ్వర్యంలో 9వ రోజు రిలే నిరాహార దీక్షను ప్రారంభించిన ఏక శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టినటువంటి షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి బిల్లు ప్రవేశపెట్టి బిల్లుకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే ఉద్యోగాల భర్తీ చేయాలనిడిమాండ్ తో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంఆర్పిఎస్ రిలే నిరాహార దీక్షకు పరకాల మండల పరిధిలోని జర్నలిస్టుల సంఘం నాయకులు మద్దతు ప్రకటించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం నాయకులు దాసరి రమేష్ ఎండి పాష .మాదిగ జర్నలిస్టు ఫోరం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్ మాదిగ మాదిగ విద్యా సమైక్యబొచ్చు నవదీప్ మాదిగ ఏకు కృష్ణ కృష్ణ మాదిగ ఒంటేరు పరమేష్ మాదిగ బొచ్చు రాకేష్ మాదిగ బోట్లజాను మాదిగలు పాల్గొన్నారు కృతజ్ఞతలతో

# ప్రభుత్వ హాస్పిటల్ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం

- CITU లో చేరిన 300 మంది సానిటేషన్ కార్మికులు
- కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి
- CITU జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం,యు.శ్రీనివాస్



కరీంనగర్ లోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయుచున్న 300 మంది కార్మికులు జిల్లా ఉపాధ్యక్షులు యు.శ్రీనివాస్,గుడికందుల సత్యం ఆధ్వర్యంలో CITU లో చేరారు గత 20 సంవత్సరాలుగా సిఐటిలో కొనసాగిన కార్మికులు కొద్దిమంది వ్యక్తుల మాయమాటలు నమ్మి ఇతర సంఘంలోకి వెళ్లారని, తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తిరిగి తమ మాతృ సంస్థ అయిన సిఐటియులో జైనింగ్ అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు యు. శ్రీనివాస్, గుడికందుల సత్యం కార్మికులకు కండువాలు కప్పి సిఐటియులోకి ఆహ్వానించారు సందర్భంగా గుడికందుల సత్యం,యు.శ్రీనివాస్ మాట్లాడుతూ గత 3 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సుమారుగా 300 మంది కార్మికులు స్వీపర్లుగా, పరిశుభ్రత చేసే బాధ్యత గా పనిచేస్తున్నారని అన్నారు. ఇట్టి కార్మికులను టెండర్లు దక్కించుకున్న యజమాని కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. స్కావెంజర్ల చేత బాత్రూములు శుభ్రం చేయించాల్సి ఉండగా స్వీపర్లు, ఫ్లోర్ క్లీనర్ లను బాత్రూములు కడిగిస్తూ అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. కనీస వేతనాల చట్టం ప్రకారం కార్మికులకు 26వేల రూపాయల జీతం ఇవ్వాల్సి ఉండగా కేవలం 14,300 ఇస్తున్నారని అందులో నుండి 3300 రూపాయలు చీపుర్లు, బ్లీచింగ్ పౌడర్, సానిటేషన్, ఫినాయిల్ ఖర్చుల కింద కార్మికుల జీతం నుండే కోత విధిస్తూ యజమాని జేబులు నింపుకుంటూ కార్మికులకు కేవలం 11300/-రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని 3 నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే మంజూరు చేయాలని, నెలకు 4 సెలవులు కార్మికులు తమ అవసరాలరీత్యా ఇష్టం వచ్చినప్పుడు వాడుకునే వెసులుబాటు ఉండగా వారానికి ఒక సెలవు వాడుకోని యెడల సెలవు దినాలను రద్దు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించిన యెడల కమిషనర్ గారి దృష్టికి వెళ్తామని,ఇప్పటికైనా డిఎం అండ్ హెచ్ ఓ, సూపరిండెంట్ గార్లు దృష్టి సారించి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్మికులను వేధిస్తున్న యాజమాన్య టెండర్లను రద్దు చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని లేదంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం నాయకులు సుగుణ, రేఖ,పి.అంజలి,రాజు,రమేష్,%=%.కళ, కొమ్ముల శ్రీను, పుష్ప, శేఖర్,రవి,రాజేశ్వరి,జమున, శంకరమ్మ, లత, ఎన్. శారద ,సరళ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసంతో యువతకు ఉపాధి అవకాశాలు

## - చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్



మొగుళ్లపల్లి 18 మార్చి క్రాంతిన్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినందుకు అలాగే ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనార్టీలకు చెందిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్ ల ద్వారా 6 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించి..రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు అందిస్తున్న సందర్భంగా చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాడు భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతామని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు ప్రవేశ పెట్టడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులకు, రాష్ట్ర మంత్రివర్గానికి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా బండి సుదర్శన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# హుజురాబాద్ లో ముగిసిన హాకీ టోర్నమెంట్.. బహుమతులు ప్రధానం చేసిన ప్రణవ్.



హుజురాబాద్ మార్చి 18 ( క్రాంతిన్యూస్ ): హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో మూడు రోజులుగా జరుగుతున్న హాకీ టోర్నమెంట్ నేటితో ముగిసింది. చివరి రోజున జరిగిన మ్యాచ్ లో మెదక్,నిజామాబాద్ జట్లు తలపడగా మెదక్ జట్టు విజేతగా నిలవగా,నిజామాబాద్ జట్టు రన్నరప్ గా నిలిచింది,హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. గెలిచిన విజేతలకు ప్రణవ్ బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హుజురాబాద్ వేదికగా అనేకరకమైన క్రీడా టోర్నమెంట్ లు జరగాలని, రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో విద్యా, వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని,మైదానాలకు సరిపడా నిధులు కేటాయిస్తామని తెలిపారు. హాకీ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను ప్రణవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ



(క్రాంతిన్యూస్ ): నియోజకవర్గ ఓటర్ల జాబితా ఫారం 6, 7, 8ల సవరణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని పరకాల ఆర్డీవో కె. నారాయణ నిర్వహించారు. మంగళవారం పరకాలలోని ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాలో నూతన, ఓటర్ల మార్పుచేర్పులు, ఒక నియోజకవర్గంలో నుంచి మరొక నియోజకవర్గ మార్పులు చేర్పులు, చిరునామా మార్పిడి దరఖాస్తు చేసుకునే విధంగా బిఎల్వోల వద్ద నమోదు చేసుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్డీవో కోరారు. గత ఎలక్షన్ లో పోటీ చేసిన అభ్యర్దుల యొక్క వ్యయ నివేదికలకు సంబంధించిన వివరాలు తెలిపినారు ,వాటిలో ఉన్న అభ్యర్దుల ఖాతాల ప్రకారంగా అన్నింటినీ లెక్కలను తెలియచేయనైనది. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలియజేయడంతో పాటు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఓటర్ నమోదు అధికారి, పరకాల తోట విజయలక్ష్మి గారు, ఎన్నికల విభాగం నాయబ్ తహసిల్దార్ జి. సూర్య ప్రకాష్ గారు , ఎన్నికల సీనియర్ సహాయకులు ఎస్ భద్రయ్య , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం- మల్లేశం,ప్రణవ్..

- గ్రంథాలయాల సమూల మార్పుకు శ్రీకారం
- పోటి పరీక్షలకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తున్నాం.
- హుజురాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన.
- కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కు ఎక్కువ ఎమ్మెల్యేకి తక్కువ..
- ఎమ్మెల్సీ,విప్ గా ఉన్నప్పుడు హుజురాబాద్ కు వెయ్యి కోట్ల నిధులు ఏందుకు తీసుకురాలేదు?
- కౌశిక్ రెడ్డి పై తీవ్రస్థాయిలో మండిపడిన ప్రణవ్..



హుజురాబాద్ మార్చి 18( క్రాంతిన్యూస్ ):రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతీ,యువకులకు చేయూత అందిస్తున్నామని అలాగే హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా తయారుచేస్తామని, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ తో కలిసి సందర్శించారు. వసతులపై ఆరా తీశారు. 1994లో మాజీ ఎంపీ స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ప్రారంభం కాగా మరల ప్రణవ్ చేతుల మీదుగా అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇరువురు పరిశీలించారు. అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో మీడియా పాయింట్ వేదికగా ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కి ఎక్కువ ఎమ్మెల్యే కి తక్కువ అని, హుజురాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థాయి గురించి మాట్లాడే కౌశిక్ రెడ్డి నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని,సొంత ఇమేజ్ తో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని అది గమనించాలని హితవు పలికారు.ఇదే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఏమన్నాడో సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని వాటిని గుర్తు చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ,సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అని, అప్పుడు మీ పరిస్థితి ఎంటో ఆలోచించుకోవాలని అన్నారు. ఇంకోసారి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే కమలాపూర్ లో పట్టిన గతే హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం పడుతుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు వెయ్యికోట్ల నిధులు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు? ప్రభుత్వంలో ఉన్నప్పుడు పనిచేయడం చేతకాక చేసేవారి మీద నిందలు వేస్తున్నడాని,అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని అన్నారు.

**జర్నలిస్టులపై కౌశిక్ రెడ్డిది కపట ప్రేమ..**

జర్నలిస్టుల గురించి కౌశిక్ రెడ్డి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని, గతంలో హుజురాబాద్ లో రిపోర్టర్ ను బూతులు తిడుతూ,కొట్టిన వీడియోలు,రైతులను, అధికారులను అన్న మాటలు సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని, కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి జర్నలిస్టు సంఘాలకు తెలుసు అని అన్నారు.

**సిఎంఆర్ఎఫ్,కల్యాణ లక్ష్మి చెక్కులు లాప్స్ అవుతున్నాయి..**

అభివృద్ధిపై సోయిలేని కౌశిక్ రెడ్డి కనీసం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల గురించి కూడా ఆలోచించడంలేదని సకాలంలో పంచాల్సిన సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కులను ఒక్క రోజు ముందు పంచితే లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం,మేము ఆలోచిస్తే తన రాజకీయ లబ్దికోసం పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది

- వర్గీకరణ మెతుకుల మీద మంద కృష్ణ మాదిగ గారి పేరు శాశ్వతం ఉంటుంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో
- ఎస్సీ మాదిగ ఉపకులాల ప్రజలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు



వనపర్తి 18మార్చ్, (క్రాంతిన్యూస్ ): మార్చి 18 మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు మచ్చ తిరుపతి మాదిగ నేతృత్వంలో వనపర్తి జిల్లా కేంద్రంలో 8వ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు జరుగుతున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలలో కూర్చున్నారు. ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలకు ఈ సందర్భంగా కొమ్ము చెన్న కేశవులు మాదిగ దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఎస్సీ రిజర్వేషన్ ల పట్ల ఎబిసిడి ఎస్సీ వర్గీకరణ మాదిగ ఉపకులాల ప్రజల హక్కు అని గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సమావేశంలో చెప్పిన విధంగానే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ మాదిగ ఉప కులాల ప్రజలకు ఏబిసిడి వర్గీకరణ చట్టం అమలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జెండా అణగారిన కులాల ప్రజల ఆత్మగౌరవం హక్కులకై పోరాడే జెండా ఎమ్మార్పీఎస్ జెండా అని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో కొనసాగే ఏ పోరాటంలోనైనా పాల్గొనడానికి సిద్ధమని అన్నారు.ఏబిసిడి వర్గీకరణ సాధించుటకై గత 30 సంవత్సరాల నుండి గల్లి నుంచి ఢిల్లీ దాకా అనేక పోరాటాలు చేసి సుప్రీం కోర్టు ద్వారా అంతిమ తీర్పు వచ్చేదాకా పోరాడిన గొప్ప నాయకుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అని అన్నారు. సమాజంలో వికలాంగులు,వితంతుల,వృద్ధులు పెన్షన్లకై వారి ఆత్మ గౌరవం పై పోరాడిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు. గుండె జబ్బుల ఆపరేషన్ల నిమిత్తమై చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు కార్పొరేట్ ఆస్పత్రులలో సైతం ఆరోగ్యశ్రీని సాధించి పెట్టిన ఘనత మందకృష్ణ మాదిగ కి చరిత్ర ఉందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టే ఏ కార్యక్రమానికైనా మా వంతుగా పాల్గొని విజయవంతం చేసేందుకు సహకరిస్తామని అన్నారు. దీక్ష శిబిరానికి విచ్చేసి దీక్షను ఎం ఎస్ ఎఫ్ నాయకుడు అరకాల రమేష్ మాదిగ నిమ్మరసంతో విరమించడం జరిగింది ఈరోజు దీక్షా శిబిరంలో శివయ్య మాదిగ సీనియర్ నాయకులు అడ్డాకుల పవన్ కుమార్ మాదిగ గోపాల్పేట్ మండల కన్వీనర్ అడ్డాకుల రాజేందర్ మాదిగ తాడుపర్తి గ్రామ అధ్యక్షులు వెంకటయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# సపోటా పండ్లను విడిచిపెట్టకుండా తినండి.

హెల్త్ న్యూస్,18 మార్చి(క్రాంతిన్యూస్ ): వేసవి కాలంలో మనకు లభించే అనేక రకాల పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. వేసవి సీజన్ మొదలైందంటే మనకు సపోటాలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. మామిడి పండ్ల కన్నా ముందే ఈ పండ్లు మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. సపోటా చెట్లు ఎక్కువగా ఉష్ణ మండల ప్రదేశాల్లో పెరుగుతాయి. సపోటా చెట్టు ఏడాదికి రెండు సార్లు పంటను ఇస్తుంది. కానీ సంవత్సరం మొత్తం ఈ చెట్టు పూత పూస్తూనే ఉంటుంది. సపోటా పండ్లు ఇతర పండ్ల కన్నా భిన్నమైనవని చెప్పవచ్చు. ఇతర పండ్లు చెట్టు మీద పండుతాయి. కానీ సపోటా పండ్లు మాత్రం చెట్టు మీద నుంచి కోసిన తరువాతే పండుతాయి. అందుకనే పచ్చిగా ఉన్న సపోటాలను తెంపి పండిస్తారు. అనంతరం వాటిని మార్కెట్‌లో విక్రయిస్తారు. ఈ పండ్లు ఎంతో తియ్యగా ఉంటాయి. అందుకని చాలా మంది ఈ పండ్లను తినేందుకు ఇష్టపడుతుంటారు.

మలబద్దకం ఉండదు..

సపోటా పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. సపోటా పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది సుఖ విరేచన కారిగా పనిచేస్తుంది. కనుక మలబద్దకం ఉన్నవారు సపోటా పండ్లను తింటుంటే ఆ సమస్య నుంచి బయట పడవచ్చు. సపోటా పండ్లను తింటే పెద్ద పేగుల్లో ఉండే మ్యూకస్ పోతుంది. దీంతో మలం సులభంగా కదులుతుంది. మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పండ్లను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఈ పండ్లలో పాలిఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లకు..

సపోటా పండ్లలో టానిన్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ ఉన్నవారు ఈ పండ్లను తింటే త్వరగా ఇన్‌ఫెక్షన్ తగ్గుతుంది. అలాగే కీళ్ల



నొప్పులు, వాపులు తగ్గుతాయి. సపోటా పండ్లను తినడం వల్ల విటమిన్ కె లభిస్తుంది. ఇది గాయాలు అయినప్పుడు రక్తం గడ్డ కట్టేందుకు ఉపయోగపడుతుంది. దీంతో తీవ్ర రక్తస్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. అలాగే ఈ పండ్లను తింటే రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ కంట్రోల్ అవుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. విరేచనాలు అయిన వారు సపోటా పండ్లను తింటే త్వరగా ఆ సమస్య నుంచి కోలుకుంటారు.

క్యాన్సర్ రాకుండా..

కాళ్ల నొప్పులు, మంటలు ఉన్నవారు సపోటా పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. గ్యాస్, అన్నవాహిక నొప్పి, పేగుల్లో నొప్పి వంటి సమస్యలను కూడా తగ్గించే శక్తి సపోటా పండ్లకు ఉంది. పేగుల్లో ఉండే ఇబ్బందులు కూడా తొలగిపోతాయి. సపోటా పండ్లలో విటమిన్ సి ఉంటుంది. ఒక మీడియం సైజ్ సపోటా పండును తింటే మనకు రోజులో కావల్సిన విటమిన్ సిలో 24 శాతం వరకు లభిస్తుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. సపోటాలను తినడం వల్ల క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో వెల్లడైంది. బాగా పండిన సపోటాలలో పొటాషియం, రాగి, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తహీనతను తగ్గిస్తాయి. రక్తం తయారయ్యేలా చేస్తాయి. ఇలా సపోటా పండ్లను తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే గింజలు ..

హెల్త్ న్యూస్,18 మార్చి(క్రాంతిన్యూస్ ): తినేందుకు మనకు అనేక ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కానీ మనం వాటిని అసలు తినడం లేదు. జంక్ ఫుడ్ యుగంలో రోజూ ఉదయం నిద్ర లేచించి మొదలు మళ్లీ రాత్రి నిద్రించే వరకు జంక్ ఫుడ్‌నే ఎక్కువగా తింటున్నాం. రోగాల బారిన పడుతున్నాం. మన ఆరోగ్యం విషయంలో ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యంగా ఉండేందుకు గాను వ్యాయామం చేయడం, వేళకు నిద్రించడం ఎంత ముఖ్యమో, ఆహారం కూడా అంతే ముఖ్యం. సరైన ఆహారాన్ని తింటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఈ క్రమంలోనే మనకు తినేందుకు అనేక రకాల ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి.



వాటిల్లో ఇప్పుడు చెప్పబోయే గింజలు కూడా ప్రధానమైనవి. ఇవి మనకు ఎన్నో లాభాలను అందిస్తాయి. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

అమరాంత్ గింజలు..

మనకు మార్కెట్‌లో అమరాంత్ గింజలు అని లభిస్తాయి. ఇవి తెలుపు రంగులో ఉంటాయి. అత్యంత పోషక విలువలు కలిగిన ఆహారంగా ఇవి పేరుగాంచాయి. వీటిని వేయించి తినవచ్చు. లేదా పిండి, రైస్, ఓట్‌మీల్ వంటి వాటిలో కలిపి తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటాయి. వీటిని తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే అవిసె గింజలను కూడా రోజూ గుప్పెడు మోతాదులో తినవచ్చు. వీటిల్లో ఫైబర్‌తోపాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఈ గింజలను స్మూతీలు, మిల్క్ షేక్‌లలో కలిపి తీసుకోవచ్చు. అవిసె గింజల పొడిని పెరుగు వంటి వాటిపై చల్లి కూడా తినవచ్చు. అవిసె గింజలు మనకు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.

బొప్పాయి విత్తనాలు..

బొప్పాయి గింజలను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. వీటిల్లోనూ ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు బరువును తగ్గించడంలోనూ సహాయ పడుతుంది. దానిమ్మ గింజలను కూడా తరచూ తింటుండాలి. ఈ గింజలను తింటే రక్తహీనత తగ్గుతుంది. శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట నుంచి ఉపశమనం లభిస్తుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బీపీ కంట్రోల్ అవుతుంది. షుగర్, కొలెస్ట్రాల్ తగ్గుతాయి. రోజూ ఒక కప్పు దానిమ్మ గింజలను తింటుంటే ఫలితం ఉంటుంది. అలాగే గుమ్మడికాయ విత్తనాలు కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ విత్తనాలను తింటే విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఫైబర్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి.

జొన్నలు..

ఆరోగ్యంగా ఉండేందుకు జొన్నలను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. మనం ఇప్పుడు వీటిని తినడం లేదు. కానీ పెద్దలు, పూర్వీకులు ఈ గింజలనే అధికంగా తినేవారు. అందుకనే వారు వృద్ధాప్యం వచ్చినప్పటికీ ఆరోగ్యంగా ఉండేవారు. జొన్నలను తింటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. జొన్నలతో రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. ఉడకబెట్టి ఉప్మాలాగా చేసి తినవచ్చు. లేదా కూరగాయలతోపాటు ఉడికించి తినవచ్చు. జొన్నలతో ఇడ్లీ, దోశ వంటివి కూడా చేసుకోవచ్చు. ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే పుచ్చకాయ విత్తనాలను తింటున్నా అనేక ప్రయోజనాలను పొందవచ్చు. ఇవి పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. ఈ గింజల్లోనూ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు కూడా సహాయ పడుతుంది. ఇలా పలు రకాల గింజలను తింటుంటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# పిల్లలకు సమస్యాత్మకం అడినాయిడైటిస్.

హెల్త్ న్యూస్,18 మార్చి(క్రాంతిన్యూస్ ):ముక్కు వెనక, గొంతు పైభాగంలో ఉండే అడినాయిడ్స్ కణజాలంలో వాపు రావడాన్ని అడినాయిడైటిస్ అంటారు. పిల్లల్లో ఇది చాలా సాధారణం. ఇది గురక, నోటినుంచి శ్వాస, మాటిమాటికి చెవి ఇన్ఫెక్షన్లు, వినికిడి తగ్గడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, పెదవులు పగలడం, ముక్కుకారడం, నోటినుంచి దుర్వాసన లాంటి సమస్యలకు దారితీస్తుంది.

ఇన్ఫెక్షన్, అలర్జీ, పొట్టలో ఆమ్లం పైకి తన్నుకు రావడం వల్ల వచ్చే మంట మొదలైన వాటివల్ల అడినాయిడ్ కణజాలంలో ఇన్‌ఫ్లమేషన్‌తో అడినాయిడైటిస్ వస్తుంది. ఇది పిల్లలకు రెండేండ్ల వయసు ఉన్నప్పుడు ఏర్పడి 8 ఏండ్లు వచ్చేసరికి పరిమాణం తగ్గిపోతుంది. అయితే, అడినాయిడ్స్ ఎక్కువ కాలంపాటు వాచిపోయి ఉంటే మాత్రం సమస్యాత్మకం అవుతాయి.

ముప్పు ఎవరికి?

పీసాపాలు తాగే పిల్లలు.

పడుకున్న భంగిమలో తల్లిపాలు తాగేవారు.

ముక్కు లేదా గొంతు దగ్గర ఇన్ఫెక్షన్ ఉన్నవాళ్లు.

ఏదైనా అలర్జీతో బాధపడే పిల్లలు.

సైడ్ ఎఫెక్ట్స్ ఏంటి?



ముక్కుకారడం.

మాటిమాటికి చెవి ఇన్ఫెక్షన్లు.

వినికిడి శక్తి తగ్గుతుంది.

నోరు ఎండిపోతుంది.

పండ్ల నిర్మాణం దెబ్బతింటుంది.

ముక్కుతో మాట్లాడినట్టు ఉంటుంది.

సన్నని ముక్కు పైపెదవి చిన్నగా ఉండటం, అంగిలి ఇరుకుగా ఉండటం, ఇరుకుగా-పొడవుగా ఉండే అంగిలి, దంతాలు గజిబిజిగా ఉండే అడినాయిడ్ ఫేసీస్ సమస్య.

చికిత్స ఎలా?

అడినాయిడ్స్‌ను నిర్ధారణ చేయడానికి డాక్టర్లు పిల్లల ముక్కు, చెవులు, నోరు, గొంతు పరీక్షిస్తారు. లక్షణాలు తీవ్రంగా ఉంటే మాత్రం అడినాయిడ్స్ వాపు, శ్వాసనాళంలో ఆటంకాలను పరిశీలించడానికి ఎక్స్ రే పరీక్ష కూడా సూచించే అవకాశం ఉంది. చాలావరకు పిల్లలకు 8 ఏండ్లు వచ్చేసరికి అడినాయిడ్స్ వాటంతట అవే తగ్గిపోతాయి. పరిశుభ్రంగా ఉంటూ, ఇన్ఫెక్షన్లు రాకుండా చూసుకుంటేనే ఇది సాధ్యమవుతుంది. సమస్య లక్షణాలు మితంగా ఉంటే మామూలు చికిత్స సరిపోతుంది. ఒకవేళ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉంటే గనుక డాక్టర్లు యాంటిబయోటిక్స్ ఇస్తారు. అడినాయిడ్స్ పరిమాణం తగ్గడానికి ముక్కు స్ప్రేలు ఉపయోగించాల్సి ఉంటుంది. అయినా సమస్య తగ్గకపోతే వైద్యులు అడినాయిడెక్టమీ అనే సర్జరీ సిఫారసు చేస్తారు.

# అందుకే ఆర్సీబీ టైటిల్ గెలవలేదు..

## ఈసారి ఆరెంజ్ క్యాప్ అతడికే: సీఎస్‌కే మాజీ స్పిన్నర్

స్పోర్ట్స్ న్యూస్,18 మార్చి(క్రాంతిన్యూస్ ):ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభ ఎడిషన్ నుంచి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు టైటిల్ కోసం పోరాడుతూనే ఉంది. కానీ పదిహేడు సీజన్లుగా ఆర్సీబీ కల మాత్రం నెరవేరడం లేదు. విరాట్ కోహ్లి వంటి సూపర్ స్టార్ జట్టుతో ఉండటం వల్ల భారీ స్థాయిలో క్రేజ్ సంపాదించగలిగింది కానీ.. ఇప్పటి వరకు ట్రోఫీని అందుకోలేకపోయింది.



ఇందుకు ప్రధాన కారణం.. బెంగళూరు ఫ్రాంఛైజీ ఆటగాళ్లందరినీ సమానంగా చూడకపోవటమే అంటున్నాడు ఆ జట్టుకు ఆడిన షాబాద్ జకాతి. గతంలో రెండుసార్లు చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహించిన ఈ భారత స్పిన్నర్.. అనంతరం ఆర్సీబీకి కూడా ఆడాడు. 2014లో బెంగళూరు తరఫున.. కోహ్లి కెప్టెన్సీలో ఒక్క మ్యాచ్ ఆడిన షాదాబ్ జకాతి తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

ఇది జట్టుగా ఆడాల్సిన ఆట..

పదిహేడేళ్లుగా ఆర్సీబీకి టైటిల్ అందని ద్రాక్షగా ఉండటానికి కారణం ఏమిటన్న ప్రశ్నకు బదులిస్తూ.. “ఇది జట్టుగా ఆడాల్సిన ఆట. మనం ట్రోఫీలు గెలవాలని బలంగా కోరుకుంటే.. జట్టంతా ఐకమత్యంగా ఉంటేనే అది సాధ్యమవుతుంది.

చెన్నై జట్టు పటిష్టంగా ఉండటానికి కారణం.. టీమిండియాలోని ప్రధాన ప్లేయర్లు ఆ టీమ్‌తో కొనసాగడం. అంతేకాదు.. ఆ జట్టులోని విదేశీ క్రికెటర్లు కూడా అంకితభావంతో ఆడతారు. ఒక జట్టు విజయవంతం కావాలంటే.. కూర్పు సరిగ్గా ఉండాలి. నేను ఆర్సీబీకి ఆడుతున్నపుడు.. ఆ ఫ్రాంఛైజీ కేవలం ఇద్దరు- ముగ్గురు ఆటగాళ్లపై మాత్రమే దృష్టి సారించేది.

నమ్మకం, సహోదర భావం లేదు

యాజమాన్యం, డ్రెసింగ్‌రూమ్ వాతావరణానికి పొంతనే ఉండేది కాదు. నిజానికి ఆ జట్టులో మంచి మంచి ఆటగాళ్లు ఉన్నారు. కానీ.. వారి మధ్య పరస్పర నమ్మకం, సహోదర భావం లోపించినట్లు అనిపిస్తుంది. సీఎస్‌కేలో మాదిరి ఆర్సీబీ ఆటగాళ్లు ఒకరితో ఒకరు మమేకం కాలేదనేది నా భావన” అని జకాతి స్పోర్ట్స్‌కీడాతో పేర్కొన్నాడు.

గెలిచేది ఆ జట్టే

ఇక ఈసారి ప్లే ఆఫ్స్ చేరే జట్లపై తన అంచనా తెలియజేస్తూ.. “కోల్‌కతా నైట్ రైడర్స్ ఈసారి కూడా క్వాలిఫై అవుతుంది. చెన్నై కూడా బలంగా కనిపిస్తోంది. ఈ రెండు జట్లతో పాటు గుజరాత్ కూడా టాప్-4లోకి అడుగుపెట్టే అవకాశం ఉంది.

అయితే, నాలుగో జట్టుగా లక్నో ఉంటుందా? లేదా ఢిల్లీ వస్తుందా? అనేది మాత్రం స్పష్టంగా చెప్పలేను. ఈసారి ఢిల్లీ జట్టు బాగుంది. కాబట్టి ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరినా ఆశ్చర్యం లేదు.

అంతేకాదు.. ఢిల్లీ ఈసారి టైటిల్ గెలుస్తుందని నాకు అనిపిస్తోంది” అని షాదాబ్ జకాతి వెల్లడించాడు. ఇక ఆర్సీబీ ఈసారి ప్లే ఆఫ్స్ చేరే సూచనలు కనిపించడం లేదన్న అతడు.. విరాట్ కోహ్లి కోసమైనా వారు ట్రోఫీ గెలిస్తే బాగుండని పేర్కొన్నాడు.

ఆరెంజ్ క్యాప్ అతడికే

ఇక ఈసారి కోహ్లి లేదంటే.. రోహిత్ శర్మ (ముంబై ఇండియన్స్)అత్యధిక పరుగుల వీరుడిగా ఆరెంజ్ క్యాప్ గెలుస్తారని జకాతి అంచనా వేశాడు.

ఇక పర్పుల్ క్యాప్‌ను పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా (ముంబై ఇండియన్స్) దక్కించుకుంటాడని జోస్యం చెప్పాడు. స్పిన్నర్లలో కుల్దీప్ యాదవ్ (ఢిల్లీ క్యాపిటల్స్), యజువేంద్ర చహల్ (పంజాబ్ కింగ్స్)కు ఈ అవకాశం ఉందని పేర్కొన్నాడు.

# వాళ్లను చూస్తేనే చిరాకు..

## బుమ్రా, రబడ మాత్రం వేరు: డేల్ స్టెయిన్

స్పోర్ట్స్ న్యూస్,18 మార్చి(క్రాంతిన్యూస్ ): నవతరం ఫాస్ట్ బౌలర్ల తీరుపై సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. పరిస్థితులకు అనుగుణంగా బౌలింగ్ చేయడంలో దారుణంగా విఫలమవుతున్నారని.. ఒత్తిడిలో చిత్తైపోయి పరుగులు సమర్పించుకుంటున్నారని విమర్శించాడు. కనీసం ఒక్కసారి కూడా ఫీల్డింగ్ మార్చకుండానే ఓవర్ పూర్తి చేస్తున్నారని.. ఇదంతా చూస్తే తనకు చిర్రెత్తుకొస్తుందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.



అయితే, టీమిండియా పేస్ గుర్రం జస్‌ప్రీత్ బుమ్రా , సౌతాఫ్రికా స్పీడ్‌స్టర్ కగిసో రబడ మాత్రం ఇందుకు మినహాయింపు అని స్టెయిన్ పేర్కొన్నాడు. ఈ మేరకు ఈఎస్‌పీఎన్‌క్రిక్‌ఇన్ఫోలో నేటి తరం ఫాస్ట్ బౌలర్ల గురించి మాట్లాడుతూ.. “ఈరోజుల్లో అంతర్జాతీయ స్థాయి పేసర్ల తీరు నాకు నచ్చడం లేదు

వాళ్లను చూస్తేనే చిరాకు..

ఒక్కసారి కూడా ఫీల్డ్ మార్చకుండానే ఓవర్ పూర్తి చేసేసి వెళ్తున్నారు. పదేళ్లుగా కెరీర్ కొనసాగిస్తున్న వారు కూడా తమకేమీ పట్టదన్నట్లుగా చేతులు దులిపేసుకుంటున్నారు. ఇలాంటి వాళ్లను చూసినపుడు నాకైతే జుట్టు పీక్కోవాలనిపిస్తుంది. చిరాకు వస్తుంది. ఇంతకంటే గొప్ప బౌలర్లను మనం చూడలేమా? అని నా మనసు ఆవేదన చెందుతుంది” అని డేల్ స్టెయిన్ చెప్పుకొచ్చాడు.

బుమ్రా, రబడ మాత్రం వేరు

అదే విధంగా.. “బుమ్రా మాత్రం ఇందుకు అతీతం. అతడు పరిపూర్ణమైన ప్యాకేజ్‌లాంటివాడు. కగిసో రబడ కూడా బుమ్రా మాదిరే పర్ఫెక్ట్. వాళ్లిద్దరు ఎలాంటి సమయంలోనైనా బౌలింగ్ చేయగలగరు. వికెట్లు పడగొట్టగలరు. నిజంగా వాళ్లిద్దరు బంగారం. కెప్టెన్‌కు సగం పని తగ్గించేస్తారు.

ఇలాంటి వారి సంఖ్య పెరిగితేనే.. ఫాస్ట్ బౌలింగ్ విభాగం మరింత పటిష్టంగా ఉంటుంది. గంటకు 155 కిలో మీటర్ల వేగంతో బౌలింగ్ చేశారా? లేదా? అన్నది ముఖ్యం కాదు. మనలో పది రకాల నైపుణ్యాలు ఉండవచ్చు. కానీ సరైన సమయంలో.. సరైన విధంగా స్పందించి కెప్టెన్ చెప్పిన పని పూర్తి చేస్తేనే దేనికైనా విలువ” అని స్టెయిన్ పేర్కొన్నాడు.

70 శాతం మంది బౌలర్ల తీరు అలాగే

ఇక ఇదే షోలో స్టెయిన్‌తో గొంతు కలిపిన న్యూజిలాండ్ పేస్ దిగ్గజం షేన్ బాండ్.. “ఈరోజుల్లో 70 శాతం మంది బౌలర్లకు అసలు తామేం చేస్తున్నామో అన్న స్పృహ ఉండటం లేదు. కెప్టెన్లు మరింత చొరవ తీసుకోవాలి.

వారి నుంచి ఎలాంటి ప్రదర్శన కోరుకుంటున్నారో కచ్చితంగా చెప్పాలి. ఫీల్డింగ్ సెట్ చేసే విషయంలోనూ నిక్కచ్చిగా వ్యవహరించాలి” అని అభిప్రాయపడ్డాడు.

# అప్పుడు బాల్‌బాయ్.. ఇప్పుడు ఐపీఎల్ టీం కెప్టెన్

స్పోర్ట్స్ న్యూస్,18 మార్చి(క్రాంతిన్యూస్ ):పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తాను ఒకప్పుడు బాల్‌బాయ్‌గా ఉన్నప్పటి రోజులను గుర్తు చేసుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభ ఎడిషన్ సందర్భంగా వాంఖడే స్టేడియంలో ముంబయి ఇండియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన మ్యాచ్‌లో తాను బాల్ బాయ్‌గా వ్యవహరించానని వెల్లడించాడు. అప్పుడు ఆర్‌సీబీ తరపున ఆడిన న్యూజిలాండ్ దిగ్గజ ఆటగాడు రాస్ టేలర్ కూడా తనతో కొద్దిసేపు మాట్లాడాడని చెప్పాడు.



“నేను గల్లీ క్రికెట్ ఆడుతూ పెరిగా. ఆ సమయంలో ముంబయి అండర్- 14 టీమ్‌లో ఆడుతున్నా. జట్టులోని పిల్లలందరికీ బాల్ బాయ్స్‌గా బాధ్యతలు అప్పగించారు. అదే నాకు ఐపీఎల్‌లో తొలి ఎంట్రీ. ఆ సమయంలో నేను కాస్త బిడియంగా, బెరుకుగా ఉన్నా. కానీ నేను చాలా అదృష్టవంతుణ్ని. అప్పుడు నా స్నేహితులు ఆటగాళ్ల దగ్గరకు వెళ్లేందుకు యత్నించగా, నేను కూడా ఆ ప్రయత్నం చేశాను. అప్పట్లో రాస్ టేలర్ అంటే చాలా ఇష్టం. అందుకే అతని దగ్గరకు వెళ్లి, ‘సర్, నేను మీ అభిమానిని’ అని అన్నాను. అతడు నాతో మాట్లాడాడు. నాకు కృతజ్ఞతలూ తెలిపాడు. అప్పట్లో, బ్యాట్ లేదా గ్లౌజులు అడగడం సర్వసాధారణం. నాకూ వాటిని అడగాలని ఉన్నా... సిగ్గుతో అడగలేదు” అని ఆ నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నాడు శ్రేయస్.

‘నాకు ఇంకా గుర్తుంది’

అదే మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్‌ను కలిసిన విషయాన్నీ శ్రేయస్ అయ్యర్ నెమరు వేసుకున్నాడు. “ఇర్ఫాన్ పఠాన్ లాంగ్-ఆన్‌లో నిలబడి ఉన్నాడు. కాసేపటికి అతను మా పక్కన కూర్చుని.. ‘మ్యాచ్‌ను ఆస్వాదిస్తున్నారా?’ అని అడిగాడు. మేము చాలా సరదాగా గడుపుతున్నామని, అతణ్ని చూసి చాలా థ్రిల్ అవుతున్నామని చెప్పాం. ఆ సమయంలో ఇర్ఫాన్ పఠాన్ కు చాలా క్రేజ్ ఉండేది. అప్పుడు పంజాబ్ జట్టులో యువరాజ్ సింగ్ కూడా ఉన్నాడు. ఇది జరిగి చాలా సంవత్సరాలవుతున్నా... నాకు ఇంకా గుర్తుంది.” అని అప్పటి జ్ఞాపకాలను శ్రేయస్ అయ్యర్ పంచుకున్నాడు.

# 100% మద్దతు.. కొత్త కెప్టెన్ పంత్‌పై పూరన్ కీలక వ్యాఖ్యలు



స్పోర్ట్స్ న్యూస్,18 మార్చి(క్రాంతిన్యూస్):మరికొన్ని రోజుల్లో ఐపీఎల్ సందడి మొదలు కానుంది. కొత్త సారథి రిషభ్ పంత్ నేతృత్వంలో లఖ్‌నవూ జట్టు తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. మార్చి 24న విశాఖపట్నం వేదికగా దిల్లీతో తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ క్రమంలోనే తమ కెప్టెన్‌పై నికోలస్ పూరన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. టీమ్ తరఫున పంత్‌కు సంపూర్ణ మద్దతు ఉందన్నాడు. అదేవిధంగా ఈ సీజన్ విజేతగా నిలిచేలా లఖ్‌నవూ జట్టు సమతౌల్యంగా ఉందన్నాడు.

“ఈ సీజన్ మాకు మంచి అవకాశం. అనుభవజ్ఞులు, యువ క్రీడాకారులతో కూడిన టీమ్ ఉంది. యువ ఆటగాళ్లకు చాలా టాలెంట్ ఉంది. రిషభ్ పంత్‌కూ అనుభవం, నైపుణ్యం, ప్రతిభ ఉన్నాయి. అతడు ఎలా రాణిస్తాడో గమనించేందుకు మేమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. పంత్‌కు మా తరఫున వంద శాతం మద్దతు ఉంది” అని పూరన్ తెలిపాడు. భారత్ గురించి నచ్చిన అంశాలపై స్పందిస్తూ.. ఇక్కడి ప్రజలు తమను స్వాగతించే విధానం, క్రికెట్‌పై ప్రేమ, ఆటకు ఇచ్చే మద్దతు తనను కట్టిపడేస్తాయన్నాడు. ఈ ఐపీఎల్ కోసం ఎల్‌ఎస్‌జీ రిటైన్ చేసుకున్న ఐదుగురు ఆటగాళ్లలో వెస్టిండీస్‌కు చెందిన పూరన్ ఒకడు.

KR TV క్రాంతి
బుధవారం 19 మార్చి 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com

# ఈ సారి మరింత మంది ఆస్వాదిస్తారు



"మనకు కొన్ని సినిమాలతో ప్రత్యేకమైన ప్రేమ, అనుబంధం పెనవేసుకుని ఉంటుంది. తెలుగులో నాకు అలాంటివి మూడు నాలుగు చిత్రాలు ఉంటాయి. 'ఎవడే సుబ్రమణ్యం?' చూసి ఆ సినిమా గురించి నాతో మాట్లాడుతున్నప్పుడు వాళ్లలోనూ అలాంటి ప్రేమ కనిపిస్తూ ఉంటుంది. పదేళ్లకు ముందు తీసిన ఈ సినిమా అప్పటి పరిస్థితులకు ఎంత దగ్గరగా ఉండేదో... ఇప్పుడూ అంతే! ఇప్పటికీ మనం అదే పరుగులోనే ఉన్నాం. అందుకే ఈతరం ప్రేక్షకులకీ ఈ సినిమాని చూపించాలని ఎప్పట్నుంచో ఉండేది. ఈసారి మరింత మంది ఈ సినిమాని చూసి ఆస్వాదిస్తారని, మంచి అనుభూతిని పొందుతారని నమ్ముతున్నా" అన్నారు ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్. ఆయన తన తొలి ప్రయత్నంగా తెరకెక్కించిన చిత్రమే 'ఎవడే సుబ్రమణ్యం?'. నాని, విజయ్ దేవరకొండ, మాళవిక నాయర్, రీతూవర్మ కీలకపాత్రలు పోషించారు. స్వప్నదత్, ప్రియాంక దత్ నిర్మాతలు. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చి పదేళ్లు పూర్తయింది. ఈ నెల 21న రీరిలీజ్‌గా మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నాగ్ అశ్విన్ మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో సమావేశమయ్యారు. "పదేళ్ల కిందట చిన్న రిలీజ్‌గానే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. చివరి నిమిషంలో హడావుడిగా విడుదల చేశాం. బాగా ఆడింది కానీ... ఇప్పుడు కొత్తగా విడుదలై ఉంటే ఎంత మంది చూసేవాళ్లో తెలియదు కానీ, అప్పట్లో ఆ స్థాయి ఆదరణ పొందలేదనేది నా అభిప్రాయం. అందుకే ఈసారి మరింత భారీగా విడుదల చేస్తున్నాం" అన్నారు. ఈ పదేళ్ల తన ప్రయాణంపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ... "ప్రతి సినిమాని మరొకరు చేయలేని ఓ కొత్త కాన్సెప్ట్‌తో తీస్తున్నా. అవి విజయవంతం అవుతున్నందుకు ఆనందంగా ఉంది. 'కల్కి2898 ఎ.డి' విడుదలకు ముందు నాలో చాలా ఒత్తిడి ఉండేది. చాలా భారీ చిత్రం. ఎంతో బాధ్యత నాపై ఉండేది. విడుదల తర్వాత ఫలితం ఎంతో తృప్తినిచ్చింది. ఓ మైలురాయి లాంటి సినిమా చేశాం. భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన సినిమాలు చేయగలమనే నమ్మకం వచ్చింది. 'కల్కి2' స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. ఈ ఏడాది చివర్లో ఆ సినిమాని ప్రారంభిస్తాం. ఈసారి సినిమాలో ప్రభాస్ పాత్ర పరిధి ఎక్కువగా ఉంటుంది" అన్నారు నాగ్ అశ్విన్.

# నాపై వస్తున్న కథనాలు అవాస్తవం..



త్వరలోనే టాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తోన్న సుప్రీత ఇటీవల ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. బిగ్‌బాస్ -7 రన్నరప్ అమర్‌దీప్ చౌదరితో కలిసి ప్రస్తుతం ఓ సినిమా చేస్తోంది. సుప్రీత హెూలీ పండుగ రోజును అభిమానులను ఉద్దేశించి ఓ వీడియోను రిలీజ్ చేసింది. తెలిసో తెలియకో బెట్టింగ్ యాప్‌ను తాను కూడా ప్రమోట్ చేశానని వెల్లడించింది. దయచేసి ఎవరూ కూడా ఇలాంటి పనులు చేయవద్దని విజ్ఞప్తి చేసింది. మీరు కూడా అందరూ ఇలాంటి వారికి దూరంగా ఉండాలని ఇన్‌స్టా వేదికగా ఓ వీడియోను రిలీజ్ చేసింది.

అయితే గత కొద్ది రోజులుగా బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్స్, యూట్యూబర్లపై పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే పలువురు సినీ తారలపై కేసు కూడా నమోదు చేశారు. వీరిలో సుప్రీత, టేస్టీ తేజ, విష్ణుప్రియ, రీతూచౌదరి లాంటి వారి పేర్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

అయితే తాజాగా తనపై వస్తున్న వార్తలపై సురేఖ వాణి కూతురు సుప్రీత స్పందించింది. ఈ మేరకు ఇన్‌స్టా స్టోరీస్ వేదికగా మరో వీడియోను విడుదల చేసింది. దయచేసి సోషల్ మీడియాలో తనపై వస్తున్న వార్తలను ఎవరూ నమ్మొద్దు.. అవన్నీ ఫేక్ స్పష్టం చేసింది. ప్రస్తుతం నేను మూవీ షూటింగ్‌లో బిజీగా ఉన్నానని సుప్రీత వెల్లడించింది.సుప్రీత మాట్లాడుతూ..'హాయ్.. అందరికీ నమస్కారం.. నేను మీ సుప్రీత. సోషల్ మీడియాతో పాటు టీవీ ఛానెల్స్‌లో నాపై వస్తున్న ప్రచారాలన్నీ అబద్ధాలు. మీ అందరికీ కూడా నా ధన్యవాదాలు. నేను ఇప్పుడు షూటింగ్‌లో ఉన్నాను. మీరు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దు. థ్యాంక్ యూ సో మచ్ ఆల్.' అంటూ వీడియోను రిలీజ్ చేసింది.

# చిరు సినిమా: రాయలసీమ నేపథ్యం, నో లవ్‌ట్రాక్..



సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి . విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన ఈ చిత్రం రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి చరిత్ర సృష్టించింది. ప్రస్తుతం అనిల్ రావిపూడి మెగాస్టార్ చిరంజీవి తో ఓ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ ఇంకా సెట్‌పైకి వెల్లలేదు కానీ.. అనిల్ మాత్రం అప్పుడే ప్రమోషన్స్ మొదలెట్టేశాడు. సంక్రాంతికి వస్తున్నాం ప్రమోషన్స్‌లోనే చిరు సినిమాను అధికారికంగా ప్రకటించాడు. ఈ కథ కూడా కామెడీ పంథాలోనే సాగుతుందని హింట్ ఇచ్చేశాడు.

అనిల్ రావిపూడి బలమే కామెడీ.. ఇక చిరంజీవి కామెడి టైమింగ్ గురించి అందరికి తెలిసిందే. వీరిద్దరు కలిసి ఓ కామెడీ సినిమా చేస్తున్నారంటే..దానిపై కచ్చితంగా భారీ అంచనాలు ఉంటాయి. ఆ అంచనాలకు తగ్గట్టే స్క్రిప్ట్ రెడీ చేస్తున్నాడట అనిల్. ఈ సినిమాలో చిరంజీవిని సరికొత్తగా చూపించబోతున్నారట. అలాగే కథలో కూడా కొత్తదనం ఉండేలా ప్లాన్ చేస్తున్నాడట. చిరు మూవీ అనగానే.. డూయెట్లు, లవ్‌ట్రాక్ మస్ట్. కానీ అనిల్ వాటి జోలికి వెళ్లడం లేదట. చిరంజీవిని కంప్లీట్ ఫ్యామిలీమెన్‌గా చూపించబోతున్నారట. చిరంజీవి వయసు తగ్గట్టుగానే పాత్రను రాసుకున్నారట.

రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇంద్ర తర్వాత చిరంజీవి రాయలసీమ నేపథ్యంలో సినిమా చేయలేదు. ఇంద్రలో కూడా సీమ యాసను పూర్తిగా వాడలేదు. కానీ ఈచిత్రంలో చిరంజీవి పూర్తిగా రాయలసీమ యాసలోనే మాట్లాడతారట. డైలాగుల విషయంలోనూ అనిల్ జాగ్రత్త పడుతున్నారట. ఇక ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రలకు భూమిక, మృణాల్ ఠాకుర్‌లను ఎంపిక చేసినట్లు టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

# మిలియన్ల వ్యూస్ రాకపోవడానికి కారణమదే: తమన్

ఈ సంక్రాంతికి రిలీజైన 'గేమ్ ఛేంజర్'.. బాక్సాఫీస్ దగ్గర ఘోరంగా ఫెయిలైంది. కర్ణుడు చావుకి వంద కారణాలు అన్నట్లు ఈ మూవీ ఫ్లాప్ కావడానికి చాలానే కారణాలు ఉన్నాయి. కంటెంట్ దగ్గర పాటల వరకు ప్రతి దానిపై ట్రోల్స్ వచ్చాయి. ఇవన్నీ సంగీత దర్శకుడు తమన్ వరకు చేరినట్లున్నాయి. తాజాగా ఆడియో ఫెయిల్యూర్ పై ఓ ఇంటర్వ్యూలో తానే వివరణ ఇచ్చాడు.



'గేమ్ ఛేంజర్ లో సరైన హుక్ స్టెప్ లేదు. అందుకే యూట్యూబ్ లో మిలియన్ల వ్యూస్ రాలేదు. గతంలో నేను మ్యూజిక్ ఇచ్చిన 'అల వైకుంఠపురములో' పాటల్లో ప్రతిదానిలో హుక్ స్టెప్ ఉంటుంది. సంగీత దర్శకుడిగా ఒక్కో పాటకు 25-50 మిలియన్ల వ్యూస్ నేను తీసుకురాగలను. మంచి మెలోడీ అయితే 100 మిలియన్ వ్యూస్ కూడా వస్తాయి. దానికి మించి వ్యూస్ రావాలంటే మాత్రం కొరియోగ్రాఫర్, నటుడిపై ఆధారపడి ఉంటుంది' అని తమన్ చెప్పుకొచ్చాడు.

'గేమ్ ఛేంజర్' పాటల్లో రా మచ్చా, దోప్, జరగండి, నానా హైరానా.. ఇలా సాంగ్స్ అన్నీ పెద్దగా ఇంప్రెసివ్ గా అనిపించలేదు. ఒకవేళ పాటలతో హైప్ క్రియేట్ అయ్యింటే సినిమాపై కాస్తంత బజ్ అయినా పెరిగేదేమో! తమన్ చెప్పినట్లు హుక్ స్టెప్ కూడా లేకపోవడం మైనస్ అయిందేమో!

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com